క్లుప్తంగా

జిల్లా కోర్టులో అన్నదానం



ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని జిల్లా జడ్జి సునీత కుంచాల సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. ప్రతి సోమవారం జిల్లా కోర్టుకు వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో వారికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇందూరు యువత ప్రారంభిస్తుందన్నారు. దీనికి అందరు సహకరించాలని తెలిపారు. సీనియర్ జడ్జి పద్మావతి, డీఎల్ఎస్ఏ సూపరింటెండెంట్ పురుషోత్తంగౌడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

పాఠ్య పుస్తకాల పంపిణీ



ఇందల్వాయి: పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్న నేపథ్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాల పంపిణీ చేస్తున్నట్లు ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌ల ద్వారా పుస్తకాలు పాఠశాలలకు చేరవేస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా సోమవారం పలు పాఠశాలలకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఎంఈవో మాట్లాడుతూ.. బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని సూచించారు.

ఘనంగా 'సైకిల్ డే'



ఖలీల్‌వాడి: నగరంలోని పత్రిక ఏజెంట్లు సోమవారం మీడియా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సైకిల్ డే ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నగరంలోని బస్టాండ్ ప్రాంగణం నుంచి బయలుదేరి ఎన్టీఆర్ చౌరస్తా, జిల్లా కోర్టు మీదుగా తిరిగి బస్టాండ్ వరకు సైకిల్ ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా ప్రింట్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు వనమాల సత్యం మాట్లాడుతూ.. సైకిల్ పర్యావరణ హితం అని, సైకిల్ తొక్కడంతో ఆరోగ్యానికి మంచి వ్యాయామం అవుతుందన్నారు. ఇప్పటికీ కూడా పేపర్ ఏజెంట్లు అందరూ సైకిల్‌పై పేపర్ వేస్తూ ఆదాయాన్ని సమకూర్చుకుంటూ ఆర్థిక అవసరాలు తీర్చుకుంటున్నారని చెప్పారు. సీనియర్ ఏజెంట్లు కృష్ణ గోపాల్‌రావ్, తుకారాం, లక్ష్మీకాంతం, నిజామాబాద్ అర్బన్ అసోసియేషన్ అధ్యక్షుడు రణం రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



ధర్పల్లి: ధర్పల్లి మండల వ్యవసాయ శాఖ అధికారిగా రవీందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏవోగా పనిచేసిన ప్రవీణ్ కుమార్ ఇటీవల మృతి చెందాడు. దీంతో మోపాల్ ఏవోగా పనిచేస్తున్న రవీందర్ బదిలీపై ఇక్కడికి వచ్చాడు. ఈ సందర్భంగా ఏవో రవీందర్ మాట్లాడుతూ.. రైతులకు వానాకాలం పంటలకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు అన్ని సొసైటీలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'హెల్ప్‌డెస్క్'ల ఏర్పాటు

నిజామాబాద్‌అర్బన్: రాష్ట్రంలోని లా ఎంట్రెన్స్ పరీక్ష కేంద్రాల వద్ద లా సబ్ కమిటీల ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. కమిటీ కన్వీనర్ రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ.. సెంటర్ల వద్ద విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడం కోసం, అదేవిధంగా వారి ర్యాంకుల వివరాలు తెలుసుకోవడం, సమస్యల పరిష్కారం కోసం హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే సీటు పొందిన తర్వాత ఫీజుల గురించి, కాలేజీ వివరాల గురించి తెలుసుకోవచ్చన్నారు. నిజామాబాద్ జిల్లాలోని నారెక్ట్ పార్క్ ఇంటర్నేషనల్ స్కూల్ వద్ద, క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాల వద్ద, వీఆర్‌ఈసీలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు మహేష్, ఉపాధ్యక్షురాలు దీపిక, నగర అధ్యక్షుడు గణేష్, ప్రసాద్, నతీష్, ప్రవీణ్ ఉన్నారు.

నిషేధం ఉన్నా.. అమలేది?



జిల్లా కేంద్రంలో తిరుగుతున్న భారీ వాహనాలు

- నగరంలోకి ఉదయం నుంచి రాత్రి వరకు భారీ వాహనాలకు నో ఎంట్రీ
- అయినా రోజంతా యథేచ్ఛగా రాకపోకలు సాగిస్తున్న వైనం
- పట్టించుకోని అధికారులు
- అవస్థలు పడుతున్న నగరవాసులు



నిజామాబాద్ రూరల్: నగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి గతంలోనే అధికారులు భారీ వాహనాలకు ప్రవేశం నిషేధించారు. నగరంలో ఉదయం నుంచి రాత్రి వరకు వాటికి ప్రవేశం లేదు. కానీ నిబంధనలను పట్టించుకోకుండా భారీ వాహనాల డ్రైవర్లు యథేచ్ఛగా రాకపోకలు సాగిస్తున్నారు. ఈక్రమంలో ఇరుకు దారుల్లో భారీ వాహనాలు వెళ్లడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. అలాగే రోడ్లపై ఇష్టానుసారంగా భారీ వాహనాలను నిలిపిఉంచడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అయినా అధికారులెవరూ పట్టించుకోకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..


జిల్లా కేంద్రంలోని పూలాంగ్ చౌరస్తా, పాత కలెక్టర్ కార్యాలయం, ఎన్టీఆర్ చౌరస్తా, కంఠేశ్వర్ బైపాస్, దుబ్బ రోడ్డు, వీక్లీ బజార్, పెద్ద బజార్, హైమత్‌పుర కాలనీ, ఖిల్లా రోడ్లల్లో అనుమతులు లేకుండా టిప్పర్లు, లారీలు వంటి భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈక్రమంలో భారీ వాహనం నిలిపి ఉంచితే గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతుంది. నగరానికి చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు నుంచి జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి తక్కువ సమయం పడుతున్నా.. జిల్లా కేంద్రానికి వచ్చాక వాహనాల రద్దీతో గమ్యస్థానాన్ని చేరుకోవడానికి అంతకంటే ఎక్కువ సమయం పడుతుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భారీ వాహనాలను జిల్లా కేంద్రానికి రాకుండా చర్యలు చేపట్టి, బైపాస్ గుండా వెళ్లేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

భారీ వాహనాలకు అనుమతి ఇవ్వొద్దు



జిల్లా కేంద్రంలోనికి అధికారులు భారీ వాహనాల ను అనుమతించరాదు. భారీ వాహనాల వల్ల ప్రధాన కూడళ్ల వద్ద ఉదయం పూటనే ట్రాఫిక్ జామ్ అవుతోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా భారీ వాహనాలను ప్రత్యామ్నాయ మార్గంలో వెళ్లేలా చర్యలు తీసుకోవాలి.

–పోల వంశీరెడ్డి, బర్ధిపూర్



పూలాంగ్ చౌరస్తాలోని ఫౌంటేన్‌లో నిలిచిన మురికినీరు

ఫౌంటేన్లపై నిర్లక్ష్యమేల?

నగరంలోని పూలాంగ్ చౌరస్తాలో గతంలో ఇరువైపులా వాటర్ ఫౌంటేన్లను ఏర్పాటు చేశారు. కానీ వాటికి నీటి సౌకర్యం లేకపోవడంతో వృథాగా మారాయి. ప్రస్తుతం వాటిని పట్టించుకోకపోవడంతో ఫౌంటేన్లలో మురికినీరు, చెత్తాచెదారం పేరుకుపోయింది. అధికారులు ఇప్పటికైన స్పందించి ఫౌంటేన్లను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్‌ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

తెలంగాణపై సీఎం రేవంత్ చిన్నచూపు



బీఆర్ఎస్ కార్యాలయంలో నినాదాలు చేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్, గణేష్‌గుప్తా, బీఆర్ఎస్ నాయకులు

నిజామాబాద్‌నాగారం: సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణను చిన్నచూపు చూస్తున్నారని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేశ్‌బిగాల, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్ ఆరోపించారు. నగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ముగింపు నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్రమానికి వారు హాజరై, జాతీయ పతకాన్ని, పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నట్లు తెలిపారు. తెలంగాణ చరిత్ర ఆనవాళ్లు లేకుండా చేసేందుకు సీఎం రాజముద్రను తయారు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం ఇప్పటివరకు రైతుబంధు, భరోసా ఇవ్వకుండా రైతుల ఆత్మహత్యలకు కారణమవుతున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలువమందని తెలిపారు. మేయర్ దండు నీతూకిరణ్, సిర్ప రాజు, మాజీ సుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, సుజిత్‌సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, మురళి పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలను పరిష్కరించాలి



కలెక్టరేట్ ఏవో ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సుభాష్‌నగర్: జిల్లాలోని రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పాట్కూరి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో ప్రశాంత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పాట్కూరి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలన్నారు. కొన్ని జిల్లాల్లో విత్తనాల కొరతతో పాటు నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. విత్తనాల కొరత లేకుండా చూడాలని, నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్‌చేశారు. రూ.2 లక్షల రుణ మాఫీ సీజన్ ప్రారంభం కాకముందే చేయాలన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భరత్‌భూషణ్, అంతిరెడ్డి హరీష్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విధులు అప్రమత్తంగా నిర్వర్తించాలి

ఆర్మూర్‌టౌన్: వర్షాకాలం సమీపిస్తున్నందున సిబ్బంది అప్రమత్తతో విధులు నిర్వర్తించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య అన్నారు. పట్టణంలోని 23వ వార్డులో చేపడుతున్న పారిశుధ్య స్పెషల్‌డ్రైవ్ పనులను పరిశీలించారు. మురికి కాలువల్లో పేరుకుపోయిన పూడికను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. కాలువల ద్వారా వరద వెళ్లే విధంగా ఉండాలన్నారు. ప్రజలు చెత్తను మురికి కాలువల్లో కాకుండా ఇంటింటికి వచ్చే మున్సిపల్ వాహనాల్లో వేయాలని సూచించారు.

పనుల్లో నాణ్యత పాటించాలి



రెంజల్: అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని మండల ప్రత్యేకాధికారి వాజిద్‌హుస్సేన్ సూచించారు. మండలంలోని బోర్గాం, తాడ్‌బిలోలి, పేపర్‌మిల్, కందకుర్తి గ్రామాల్లోని పాఠశాలల్లో చేపడుతున్న పనులను స్థానిక అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలంచాలని పంచాయతీరాజ్ ఏఈకి సూచించారు. పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అధికారులు సమన్వయంతో పురోగతి సాధించాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈవో గణేశ్‌రావు, ఏఈతో పాటు ఆయా గ్రామాల హెచ్‌ఎంలు ఉన్నారు.

బహ్రెయిన్‌లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



మోర్తాడ్: బహ్రెయిన్‌లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఆది, సోమవారాల్లో తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలను కొనసాగించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు గువ్వలపల్లి వెంకటస్వామి, కొత్తపల్లి రాజశేఖర్, డాక్టర్ ప్రేంసాగర్, శివకుమార్, పయ్యావుల శ్రీనివాస్, అలె గంగాధర్, సంజీవ్, వాసుదేవారావు, ఎస్ శ్రీనివాస్ గుప్తా, కిరణ్‌కుమార్, కోటగిరి నవీన్‌కుమార్, గంగుల సుదర్శన్, మధుకర్ నాయిని, బోగ సత్యం, దీకొండ శ్యామ్‌ప్రసాద్, బోగ నాగరాజు, బాలే పరమేశ్వర్, బాలే శ్రీధర్, అన్నారం సుమన్, కాసుల సుమన్, వేముల కృష్ణ, సుధాకర్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,800	వెండి (కిలో)	91,500
22 క్యారెట్స్	67,155		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	భజే వాయు వేగం (తెలుగు) - 10.40, గం గం గణేశా (తెలుగు) - 4.30, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (తెలుగు) - 1.30, 7.20, 10.30
స్క్రీన్-2	గం గం గణేశా (తెలుగు) - 10.45, 1.45, 7.45, భజే వాయు వేగం (తెలుగు) - 4.45, 10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	గం గం గణేశా (తెలుగు) - 10.05, 4.10, 7.15, 10.20
స్క్రీన్-2	భజే వాయు వేగం (తెలుగు)- 1.35, 7.35, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (తెలుగు) - 4.30, 10.30
స్క్రీన్-3	భజే వాయువేగం (తెలుగు) - 11.10, 10.40, సవి (హిందీ) - 2.05, 7.55 చోటాభీమ్ (హిందీ) - 4.50
స్క్రీన్ -4	ఫ్యూరియస్ (తెలుగు) - 1.30 లవ్‌మీ (తెలుగు) - 4.45, 10.30 హిట్‌లిస్ట్ (తెలుగు) - 7.40
దేవి	గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (తెలుగు)
నటరాజ్	హిట్‌లిస్ట్ (తెలుగు)
విజయ్	లవ్‌మీ (తెలుగు)

కొనసాగుతున్న కార్మికుల సమ్మె



నగరంలో సమ్మె నిర్వహిస్తున్న గ్యాస్ డెలివరీ కార్మికులు

సుభాష్‌నగర్: తమ సమస్యల పరిష్కారం కోసం గ్యాస్ డెలివరీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం 8వ రోజు కొనసాగింది. ఈసందర్భంగా ఎన్టీఆర్ చౌరస్తాలో సమ్మె చేస్తున్న హెచ్‌పీ గ్యాస్ కార్మికులకు, ఇండెన్ గ్యాస్ కార్మికులు సంఘీభావం తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి ఓమయ్య మాట్లాడుతూ.. 8 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా.. యాజమాన్యం, కార్మికశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లాలోని మిగతా ఏజెన్సీల కార్మికులను కూడగట్టి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. నాయకులు హన్మండ్లు, గ్యాస్ ఏజెన్సీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సాయన్న, కోశాధికారి రవికుమార్, శివకుమార్, నయీమ్, గంగాధర్, ప్రసాద్, రాజు పాల్గొన్నారు.

అక్రమ పట్టాలు రద్దు చేయాలి



కమ్మర్‌పల్లి: తమ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 73లోని అక్రమ పట్టాలను రద్దు చేయాలని మండలంలోని అమీర్‌నగర్ గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ ఆంజనేయులుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చౌట్‌పల్లికి చెందిన మారు శంకర్, కొమ్ముల వెంకన్న, బద్దం రాజేశ్వర్, కొట్టాల రాజేశ్వర్‌లు సర్వే నంబర్ 73లో అక్రమంగా పట్టాలు చేయించుకున్నారని ఆరోపించారు. ఆ భూముల్లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసుకున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	30	60	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	70	90
బీరకాయ	40	70	దోసకాయ	25	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	25	40
చిక్కుడుకాయ	100	120	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	20	40
పాలకూర	30	50	కరివేపాకు	50	80
మెంతికూర	50	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	100	130	గోరుచిక్కుడు	50	80
పుదీనా	80	100	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

సంక్షిప్తం

ఎంపీపీ నర్సయ్యకు సన్మానం



డిచ్‌పల్లి: నడిపల్లి ఎంపీటీసీ-2 చిన్నోళ్ల నర్సయ్య ఇటీవల డిచ్‌పల్లి ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా సోమవారం డిచ్‌పల్లి స్టేషన్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఎంపీపీని ఘనంగా సన్మానించారు. నాయకులు రాజారాం, గంగాదాసు, పెద్దోళ్ల శ్రీను, సాయిరాం, సతీష్ పటేల్, నారాయణ, సుదాం శ్రీను, లోలం నరేష్, మిట్టపల్లి రాజన్న తదితరులున్నారు.

వీడీసీ మడిగెల ప్రారంభం



సిరికొండ: మండల కేంద్రంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన నాలుగు మడిగెలను సోమవారం ప్రారంభించారు. వీడీసీ సొంత నిధులు రూ.ఆరున్నర లక్షలతో ఇటీవల పాత బస్టాండ్ ప్రాంతంలో నాలుగు మడిగెలను నిర్మించారు. ఈసందర్భంగా నాగరాజు పంతులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి గదులను ప్రారంభించారు. వీడీసీ చైర్మన్ బడాల సంతోష్, గోపి, గంగారాం, శ్రీధర్, మధు, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



సిరికొండ: మండలంలోని ముషీర్‌నగర్‌లో దేగావత్ సంతోష్ నాయక్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో మృతుడి కుటుంబసభ్యులను సోమవారం డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి పరామర్శించి, రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. గణేస్‌లాల్, భానుచందర్, భాస్కర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, ఉమ్లా, మోతి సింగ్ పాల్గొన్నారు.

శివాలయానికి భక్తుల పాదయాత్ర



జక్రాన్‌పల్లి: మండలంలోని సికింద్రాపూర్ నుంచి పలువురు భక్తులు సోమవారం పాదయాత్రగా కలిగోట్‌లోని పుట్టశివాలయానికి వెళ్లి దైవదర్శనం చేసుకున్నారు. సుమారు పదిహేను మంది మహిళలు సికింద్రాపూర్ గ్రామం నుంచి చాంద్‌మియాబాగ్, పడకల్ గ్రామాల మీదుగా సుమారు 10కిలోమీటర్లు పాదయాత్రగా ఆలయానికి వెళ్లారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై ఉన్న శివాలయంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో పంచామృతాలతో అభిషేకాలు చేశారు. భక్తులు రామాలయం, దుర్గామాత, దత్తాత్రేయ, అయ్యప్ప, ఎల్లమ్మతల్లి, హనుమాన్, ఏకశిల స్తంభాన్ని భక్తులు సందర్శించారు. నందీశ్వర మహారాజ్ స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. పల్లకీసేవ చేపట్టారు. కార్యక్రమంలో బి సుమన్, పీసీ గంగారెడ్డి, మల్లయ్య, హజారి సతీశ్, కొంతం మంజుల మురళి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప కల్యాణం



మాక్లూర్: మండలంలోని ఒడ్డేటిపల్లిలో ఉన్న బీరప్ప ఆలయంలో కుర్మ సంఘం సభ్యులు స్వామివారి కల్యాణాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దేవత విగ్రహ మూర్తులను ఊరేగింపు చేపట్టారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు బూరోళ్ల అశోక్, ఎస్ పోతన్న, ఆశన్న, రామడల్లా రాజేశ్వర్, ప్రవీణ్, జనార్దన్ పాల్గొన్నారు.

ప్రథమ చికిత్స కేంద్రాల పరిశీలన

ఎడపల్లి: మండలంలోని ప్రథమ చికిత్స కేంద్రాలను జిల్లా వైద్యశాఖ అధికారులు సోమవారం పరిశీలించారు. గ్రామంలో మలేరియా,డయేరియా, టీబీ, పలు రోగాలపై ఆరా తీశారు. ప్రథమ చికిత్స కేంద్రాల్లో పని చేస్తున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట డాక్టర్ సాయిస్తా సిద్దోస్, సూపర్‌వైజర్ దేవేందర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.